ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 25.02.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల అధికారిక పర్యటనకు ఇజ్రాయెల్ బయలుదేరి వెళ్లారు.

2. మహారాష్ట్ర లోని, షేగావ్‌లో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహించే 'జాతీయ ఆరోగ్య మేళా 2026'ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రారంభిస్తారు.

3. న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద, భారత రణభూమి దర్శన్ యాత్ర ముగింపు వేడుకలను భారత సైనికాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈరోజు జెండా ఊపి ప్రారంభించారు.

4. ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ క్రికెట్ లో భాగంగా ఈరోజు కొలంబో లో జరిగే గ్రూప్ 2 సూపర్-8 మ్యాచ్ లో శ్రీలంక - న్యూజిలాండ్ జట్లు తలపడతాయి.

**DAY PM**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల అధికారిక పర్యటనకు ఇజ్రాయెల్ బయలుదేరి వెళ్లారు. ప్రధానమంత్రి ఇజ్రాయెల్ లో పర్యటించడం ఇది రెండవసారి. పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహుతో భారత్ - ఇజ్రాయెల్ లు సాధించిన గణనీయమైన వ్యూహాత్మక భాగస్వామ్య పురోగతిని సమీక్షిస్తారు. శాస్త్ర సాంకేతికత, ఆవిష్కరణ, రక్షణ, భద్రత, వ్యవసాయం, నీటి నిర్వహణ, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, ప్రజాసంబంధాలు తదితర సహకార రంగాలలో అవకాశాలపై ఇరువురు నేతలు చర్చలు

జరుపుతారు. పరస్పరాశక్తి గల ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకుంటారు. ఇజ్రాయెల్ లోని భారత రాయబారి జేపీ సింగ్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈరోజు ఇజ్రాయిల్ పార్లమెంటులో ప్రసంగిస్తారని చెప్పారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ ఉద్దేశించి ప్రసంగించే మొదటి భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని పేర్కొన్నారు.

**NSD**

**JAISWAL-PM ISRAEL VISIT**

భారత్ - ఇజ్రాయిల్ దేశాలు స్నేహపూర్వకమైన, ముందస్తు వ్యూహాత్మక భాగస్వామ్యం కలిగి ఉన్నాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇజ్రాయిల్ పర్యటన ఒక ముఖ్యమైన ఎజెండాను కలిగి ఉందని, ఇరు దేశాల మధ్య సంబంధాలకు గణనీయమైన బలాన్ని చేకూరుస్తుందని జైస్వాల్ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**NSD**

**PREZ-MAHARASHTRA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు మహారాష్ట్ర లోని, బుల్దానా జిల్లాలోని షేగావ్‌లో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహించే 'జాతీయ ఆరోగ్య మేళా 2026'ను ప్రారంభిస్తారు. అనంతరం నాగ్‌పూర్‌లో బ్రహ్మకుమారీస్ నిర్వహించే 'గోల్డెన్ ఎరా ఆఫ్ మహారాష్ట్ర' కార్యక్రమంలో ద్రౌపది ముర్ము పాల్గొంటారు.

పౌరుల ఆరోగ్యం సామూహిక బాధ్యత అని, అత్యంత పేదవారికి కూడా సకాలంలో సరైన వైద్యం అందేలా పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. ముంబైలో నిన్న పి.డి. హిందుజా ఆసుపత్రి దేశవ్యాప్త ప్రచారం 'సేవింగ్ లైవ్స్ అండ్ బిల్డింగ్ ఏ హెల్తీ భారత్'ను రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... అందరూ ఆరోగ్యంగా ఉండేలా, నాణ్యమైన వైద్య సేవలు అందేలా గత పదేళ్లలో ప్రభుత్వం అనేక కీలక చర్యలు తీసుకుందని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, మిషన్ ఇంద్రధనుష్, టీబీ ముక్త్ భారత్, పీఎం రాహత్ వంటి పథకాలను ప్రస్తావించారు. ఆరోగ్య రంగంలో సాంకేతికత, ఏఐ కీలక పాత్ర

పోషిస్తున్నాయని, భవిష్యత్తులో వీటి వినియోగం మరింత పెరుగుతుందని, అందుకు మనం సిద్ధంగా ఉండాలని చెప్పారు.

NSD

**DPIIT-MEETING**

మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అంచనా వేసేందుకు ఈరోజు న్యూఢిల్లీలో నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ 109వ సమావేశాన్ని పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం ఏర్పాటు చేసింది. ఈ సమావేశం PM గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా మల్టీమోడల్ కనెక్టివిటీ, లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి సారిస్తుంది. PM గతిశక్తి సూత్రాలకు అనుగుణంగా రెండు రైలు ప్రాజెక్టులు, ఒక మెట్రో, విమానాశ్రయ ప్రాజెక్టులను ఇది మూల్యాంకనం చేసింది. ఈ ప్రాజెక్టులు లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచుతాయని, ప్రయాణ సమయాన్ని తగ్గిస్తాయని, పరీవాహక ప్రాంతాలకు గణనీయమైన సామాజిక-ఆర్థిక ప్రయోజనాలను అందిస్తాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

**MILITARY-RAILWAY COOPERATION**

అగ్నివీర్లు, సైనిక సిబ్బందికి పదవీ విరమణ అనంతరం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు భారత సైన్యం, భారతీయ రైల్వేలు సహకార యంత్రాంగాన్ని ప్రారంభించాయి. పదవీ విరమణ పొందిన వారికి రైల్వేలలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించేందుకు, ఈ మద్దతు యంత్రాంగం దోహదపడుతుందని భారత సైన్యం అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు. జాతీయ అభివృద్ధిలో తోడ్పడుతూనే, పౌరులు రెండవసారి ఉద్యోగాన్ని పొందేలా చేస్తూ, అనుభవజ్ఞులను ఇది మరింత శక్తివంతం చేస్తుందని అన్నారు.

**NSD**

**ARMY CHIEF-EXPEDITION**

న్యూఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద, భారత రణభూమి దర్శన్ యాత్ర ముగింపు వేడుకలను భారత సైనికాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈరోజు జెండా ఊపి

ప్రారంభించారు. ఈ యాత్ర 22 రోజులుగా, దాదాపు 3,400 కిలోమీటర్ల మేర జరిగింది. ఈనెల 3వ తేదీన ద్వారకా నుంచి మొదలైన ఈ యాత్రకు భారత సైన్యం, నావికాదళం, సరిహద్దు భద్రత దళాలు నాయకత్వం వహించాయి. గుజరాత్ రాజస్థాన్లోని పలు ప్రాంతాల గుండా ఈ యాత్ర కొనసాగింది. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వీరులకు ఈ యాత్ర నివాళులర్పించింది. సైనికుల వారసత్వాన్ని స్మరించుకుంది.

**NSD**

**INDIA-HPV VACCINE**

మహిళల ఆరోగ్యాన్ని బలోపేతం చేసేందుకు, నివారించదగిన క్యాన్సర్లను నిర్మూలించేందుకు, కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిల్లోమావైరస్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించనుంది.  దేశ ప్రజల ఆరోగ్య ప్రయాణంలో ఇదొక నిర్ణయాత్మకమైన అడుగును సూచిస్తుంది. దేశంలో మహిళలను ఎక్కువగా ప్రభావితం చేసే, నివారించ తగిన క్యాన్సర్లలో ఒకటైన గర్భాశయ క్యాన్సర్ నుంచి కౌమార దశలోని బాలికలను కాపాడేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కార్యక్రమంలో భాగంగా 14 ఏళ్ల వయసు గల బాలికలకు HPV టీకాను వేస్తారు.

**NSD**

**US PRESIDENT ADDRESS**

అమెరికా ఇప్పుడు గతంలో కన్నా మరింత గొప్పగా, దృఢంగా ఉందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అధ్యక్షుడిగా రెండవసారి పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత కాంగ్రెస్ ను ఉద్దేశించి తన మొదటి స్టేట్ ఆఫ్ ది యూనియన్ ప్రసంగం చేస్తూ... ట్రంప్ తన నాయకత్వంలో భారీ మలుపును ఉదహరించారు. జాతీయ భద్రత, సరిహద్దు నియంత్రణపై ట్రంప్ ఎక్కువగా దృష్టి పెట్టినట్లు తెలిపారు. అమెరికా చరిత్రలోనే తన పరిపాలన అత్యంత సురక్షితమైన సరిహద్దును స్థాపించిందని, గత 9 నెలల్లో ఎటువంటి అక్రమ ప్రవేశాలు జరగలేదని పేర్కొన్నారు. సరిహద్దులు 100 శాతం మూసివేసాననే తన వాదనలకు

మద్దతుగా, ఒకే ఏడాదిలో దేశంలోకి ఫెంటానిల్ ప్రవాహం గణనీయంగా 56 శాతానికి తగ్గిందని గుర్తు చేశారు.

బైట్ ... డొనాల్డ్ ట్రంప్

**NSD**

**T20 WORLD CUP**

ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్ క్రికెట్ లో భాగంగా ఈరోజు కొలంబో లోని R ప్రేమదాస స్టేడియంలో జరిగే గ్రూప్ 2 సూపర్-8 మ్యాచ్ లో శ్రీలంక- న్యూజిలాండ్ జట్లు తలపడతాయి. మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది.

కాగా, నిన్న శ్రీలంకలోని పల్లెకెలే అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరిగిన గ్రూప్ 2 సూపర్-8 మ్యాచ్ లో ఇంగ్లాండ్ జట్టు పాకిస్తాన్ పై 2 వికెట్ల తేడాతో విజయ సాధించింది.

NSD

**IMD-WEATHER**

అండమాన్-నికోబార్ దీవులలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఛత్తీస్ ఘడ్, కర్ణాటక, కేరళ, మాహే, పుదుచ్చేరి, కరైకల్, విదర్భాలలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది. రానున్న 7 రోజులలో దేశంలోని వాయువ్య ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల మేరకు పెరుగుతాయని వాతావరణ శాఖ  తెలిపింది.

NSD

**ECI-GPS TRACKERS**

పశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలకు మోహరించే కేంద్ర సాయుధ పోలీసు దళాల సిబ్బంది వాహనాలపై GPS ట్రాకర్ లను అమర్చాలని భారత ఎన్నికల సంఘం నిర్ణయించింది. CAPF సిబ్బందిని మోహరించడం రెండు దశల్లో జరుగుతుంది. సాయుధ దళాలు ఆ ప్రాంతంలో విన్యాసాలు నిర్వహించి రాష్ట్ర భౌగోళిక స్థితిని తెలుసుకోవాలని ఎన్నికల సంఘం ఆదేశించింది.

NSD

**SC-CORRUPTION CHAPTER**

న్యాయ వ్యవస్థలో అవినీతి ఉందని 8వ తరగతి NCERT పాఠ్య పుస్తకంలో ప్రస్తావించడాన్ని సుప్రీంకోర్టు ఈరోజు సుమోటోగా స్వీకరించింది. ఈ అంశాన్ని ఆందోళన కలిగించే అంశంగా పేర్కొంది. భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జోయ్ మల్య బాగ్చి, విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్నారు. 8వ తరగతి పిల్లలకు న్యాయవ్యవస్థలో అవినీతి గురించి బోధిస్తున్నారని, ఇది చాలా ఆందోళనకరమైన విషయమని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోర్టు ముందు ప్రస్తావించారు.

NSD

**TRIPTI DP-I 25.02.26**

**DAY PM-ISRAEL**

**Prime Minister Narendra Modi embarked on a two day State visit to Israel this morning. This is his second visit to Israel.** During the visit, Prime Minister Modi and his Israeli counterpart Benjamin Netanyahu, will review the significant progress made in India - Israel Strategic Partnership. They will discuss further opportunities in various areas of cooperation, including science and technology, innovation, defence and security, agriculture, water management, trade and economy, and people to people exchanges. The leaders are also expected to exchange perspectives on regional and global issues of mutual interest. Ambassador of India to Israel J P Singh told our Correspondent that the Prime Minister will address the Israeli Parliament, Knesset today. He said, Prime Minister Modi is the first Indian leader to address the Israeli Parliament. Tomorrow, the Prime Minister will call on President of Israel Isaac Herzog.

Ministry of External Affairs has said, this visit will reaffirm the deep and long-standing strategic partnership between the two countries and will present an opportunity to review the common challenges as well as realign efforts towards achieving their shared vision for a robust partnership between two resilient democracies.

**<><><>ANKIT/0926**

**BS DP-I 25.02.2026**

**JAISWAL-PM ISRAEL VISIT**

External Affairs Ministry Spokesperson Randhir Jaiswal today said that India and Israel share a warm and forward-looking strategic partnership. Talking about Prime Minister Narendra Modi’s visit to Israel in a social media post, Mr Jaiswal said that the visit carries a substantive agenda and is set to add significant strength to the relationship between both the nations.

<><><>**SHIVANG/VISHNU/0958 HRS**

**BS DP-I 25-02-2026**

**ARMY CHIEF-EXPEDITION**

Chief of the Army Staff General Upendra Dwivedi today flagged off the culmination ceremony of the Bharat RannBhoomi Darshan (D2D) Expedition at the National War Memorial in New Delhi. It marked the conclusion of a 22-day journey, covering around 3 thousand 4 hundred kilo metres. The expedition, which began on the 3rd of this month from Dwarka, was led by the Indian Army, Indian Navy, and Border Security Force. Traversing key locations across Gujarat and Rajasthan, the expedition paid tribute to country's war heroes and highlighted the nation’s rich military heritage.

**<><><>PRIYA/1049 HRS**

**BS DP-I 25.02.2026**

**MILITARY-RAILWAY COOPERATION**

Indian Army and Indian Railways have launched a Framework of Cooperation to strengthen post-retirement employment avenues for Agniveers and Army personnel. In a social media post, Additional Directorate General of Public Information of Indian Army said that the initiative seeks to facilitate smoother transitions to civilian careers, enhance awareness of employment opportunities within the Railways and establish a responsive support mechanism for retiring personnel. It added that the framework reflects a shared commitment to empowering Veterans with meaningful second careers while contributing to National Development.

**<><><>SAKLEN/1035 HRS**

**BS DP-I 25-02-2026**

**DPIIT-MEETING**

The Department for Promotion of Industry and Internal Trade convened the 109th meeting of the Network Planning Group in New Delhi to evaluate infrastructure projects. The meeting focused on enhancing multimodal connectivity and logistics efficiency in alignment with the PM GatiShakti National Master Plan. It evaluated two Rail Projects, one Metro and Airport project each for their conformity to the PM GatiShakti principles of integrated multimodal infrastructure, providing last-mile connectivity to economic and social nodes. Ministry of Commerce and Industry said that these initiatives are expected to boost logistics efficiency, reduce travel times, and deliver significant socio-economic benefits to the catchment areas of the project.

**<><><>PRIYA/1147HRS**

**BS DP-I 25.02.2026**

**ECI-GPS TRACKERS**

The Election Commission of India has decided to fit GPS trackers on vehicles allotted to Central Armed Police Forces personnel being deployed in West Bengal ahead of the Assembly elections. Deployment of CAPF personnel will begin in two phases. The first phase of 240 companies will be deployed from 1st of next month. The Commission has directed that armed forces will carry out area domination exercises and familiarise themselves with the geography of the state. Chief Electoral Officer of West Bengal said the GPS tracking system will enable ECI-appointed central observers to monitor the movement of CAPF personnel.

The second phase of 240 companies will be deployed from 10th March. In the first phase, 110 companies will be from the CRPF, 55 from the BSF, 21 from the CISF, 27 from the ITBP and 27 from the SSB. In the second phase, 120 companies will be from the CRPF, 65 from the BSF, 16 from the CISF, 20 from the ITBP and 19 from the SSB. The Commission has taken this step following complaints in previous elections about ineffective deployment of CAPF personnel.

**<><>NEELAM/IANS/1053**

**BS DP-I 25.02.2026**

**SC-CORRUPTION CHAPTER**

The Supreme Court today took suo-motu cognisance of references to corruption in the judiciary in a Class 8 NCERT textbook and termed the issue a matter of grave concern. A Bench comprising Chief Justice Surya Kant and Justices Joymalya Bagchi and Vipul M. Pancholi took note of the matter. Senior advocate Kapil Sibal mentioned before the court that children of Class 8 are being taught about corruption in the judiciary, calling it deeply concerning.

Justice Bagchi observed that the content appeared to run against the basic structure of the Constitution. The Chief Justice said that both the Bar and the Bench are perturbed. He added that High Court judges are also disturbed over the issue. The Bench made it clear that it will not allow anyone to defame the institution.

According to the new Social Science NCERT textbook for Class 8, corruption, massive backlog of cases and shortage of judges are among the challenges faced by the judicial system.

**<><><>NEELAM/PTI/1208 HRS**

**TRIPTI DP-II 25.02.2026**

**US PRESIDENT ADDRESS**

President Donald Trump has declared that US is back and is currently richer and stronger than ever before. Delivering his first State of the Union address during his second term as president to a sharply divided Congress this morning, Trump cited a massive national turnaround under his leadership. The President focused heavily on national security and border control. He claimed his administration has established the most secure border in American history, asserting that no illegal entries have occurred in the past nine months. To support his claims of a 100 per cent closed border, Trump noted that the flow of fentanyl into the country has dropped by a record 56 per cent in a single year. Additionally, he highlighted a historic drop in the national murder rate, describing it as the lowest level in over 125 years.

Turning to the economy, Trump credited his first-year policies for a surge in national wealth. A major highlight of the speech was a new energy initiative involving the Artificial Intelligence (AI) industry. To protect

citizens from rising utility bills, Trump announced an agreement requiring major tech companies to build dedicated power plants for their AI data centers. This policy ensures that the massive energy demands of AI infrastructure are met by independent generation rather than straining the local power grids used by households and small businesses. The President concluded by describing the past year as a transformation like no one has ever seen and vowed that the nation would never return to its previous state. The speech set a firm tone for his administration's America First approach to technology and infrastructure.

**<><> VISHAL/NET/0939**

**TRIPTI MP-I 25-02-2026**

**IMD- MORNING**

India Meteorological Department (IMD) has forecast light to moderate rainfall accompanied by thunderstorm, lightning and gusty winds over Andaman and Nicobar for today. The Met Department has also forecast thunderstorms accompanied with lightning over Chhattisgarh, Interior Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Puducherry, Karaikal and Vidarbha for the day. Dense fog conditions are expected in Punjab and Odisha during morning hours today. The weather agency forecast gradual rise in maximum temperature by 3 to 4 degrees Celsius over Northwest parts of the country during the next seven days.

**<><>ARZOO/0755**